www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 18 మే 2025
5
వైఎస్ఆర్



ఉర్దూ పోస్టులు యథావిధిగా కొనసాగించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 300 తెలుగు/ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో సుమారు 50 సంవత్సరాలు పైబడి కొనసాగుతున్న ఉర్దూ భాష ఎస్‌జిటి, ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ పోస్టులు సర్ప్లస్‌లో ఎలా చూపిస్తారని, ఉర్దూ పోస్టులను యథా విధిగా కొనసాగించాలని విద్యాశాఖ అధికారులకు రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఇక్బాల్, సయ్యద్ ముస్తాఖ్ హుస్సేన్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తితో సంబంధం లేకుండా ఐదు దశాబ్దాలుగా వస్తున్న ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులను రాత్రికి రాత్రి జిఒలు తెచ్చి ఎలా తొలగిస్తారన్నారు. విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ఆ పోస్టులన్నీ కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఏ జిల్లాలో లేని విధంగా అన్నమయ్య జిల్లాలోని 20 ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలను డీగ్రేడ్ చేసి ప్రాథమిక పాఠశాలలుగా మార్చేశారని, వెంటనే ఆ పాఠశాలన్నింటినీ స్కూల్ అసిస్టెంట్ పోస్టులు కేటాయించి పేర్కొన్నారు.

విద్యారంగాన్ని తిరోగమనంలోకి తీసుకెళ్లొద్దు

- 21న డిఇఒ కార్యాలయం ముట్టడి
- విద్యారంగ సమస్యల పరిష్కారానికి మంత్రి లోకేష్ చొరవ చూపాలి
- జిల్లా ఉపాధ్యాయ ఐక్య వేదిక కన్వీనర్ ఇలియాస్ బాషా

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యారంగాన్ని తిరోగమనంలో తీసుకెళ్లవద్దని ప్రభుత్వానికి జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక సూచించింది. శనివారం నగరంలోని యుటిఎఫ్ భవనంలో సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఇలియాస్ బాషా అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు నెలలుగా విద్యాశాఖ చర్చల పేరుతో ఉపాధ్యాయ సంఘాలను మభ్యపెట్టిందని, చర్చించేది ఒకటి, అదేశాలు మరొకలా ఉన్నాయని పేర్కొన్నారు. 117 రద్దు చేయమన్నాం కానీ మరలా తరగతుల విలీనం కోరలేదని చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన 9 రకాల పాఠశాలలు అంగీకారం కాదని తెలిపారు. ఉన్నత పాఠశాలల్లో తరగతికి 40 మంది విద్యార్థుల చొప్పున ఉపాధ్యాయులను కేటాయించడం శాస్త్రీయతని చెప్పారు. తరగతికి 53 మందిని అంగీకరించే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. తెలుగు మాధ్యమంతో సమాంతర మీడియాన్ని కొనసాగించి రెండు మూడుసార్లు రేషనలైజేషన్‌కు గురి అయ్యే వారికి బదిలీలలో వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మోడల్ ప్రైమరీలలో ఎస్‌జిటిలకు ఉద్యోగోన్నతులు కల్పించి, ప్రైమరీ హెచ్‌ఎంలుగా నియమించాలని పేర్కొన్నారు. 24 సంవత్సరాలు సర్వీసు ఉన్న ఎస్‌జిటిలకు ఉద్యోగోన్నతి లేకపోవడంపై పాలకులు ఆలోచించాలని కోరారు. అధికారులతో ఇకపై చర్చించమని పరిస్థితి అర్థం చేసుకుని విద్యాశాఖ మంత్రి నేరుగా సమయం కేటాయించి సంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశారు. ఐక్యవేదిక కో - కన్వీనర్ ఎం.వి. శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఐక్యవేదిక ఉద్యమ కార్యాచరణలో భాగంగా విద్యాశాఖ తిరోగమన నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఈనెల 21న చేపట్టనున్న డిఇఒ కార్యాలయ ముట్టడిని జిల్లాలోని ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో విద్య వ్యవస్థను ప్రయోగశాలగా మారుస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు పి.మహేష్, (యుటిఎఫ్) పి.ఖాదర్ బాషా, (ఎపిటిఎఫ్257), ఆర్.అబ్దుల్లా (ఎపిటిఎఫ్ 1938) వెంకటరామిరెడ్డి (అపస్), ఎం.వి సుబ్బారెడ్డి, (ప్రధానోపాధ్యాయ సంఘం) సయ్యద్ ఇక్బాల్ (రూటా), ఎస్.రమణారెడ్డి (వైఎస్ఆర్‌టిఎ), జి.శ్రీనివాసులు (ఆర్‌జెయుపి,) ఎం.ప్రవీణ్ కుమార్ (ఎస్‌ఎపిఇఅసోసియేషన్), ఎం. శివార్జున (ఎస్‌సి ఎస్‌టియుఎస్), హరి కొండయ్య (బిటిఎ) ఎస్.నజీర్ బాష (ఐటా), నాయకులు బి.లక్ష్మీరాజా, కెబాల గంగిరెడ్డి, జి.తిరుపాల్, బి.రమణమూర్తి, చంద్రమోహన్, పి.బాలకృష్ణ, గంగరాజు, అబ్దుల్ రజాక్, సిరాజుద్దీన్, మహబూబ్ బాషా పాల్గొన్నారు.



ఐక్యతను చాటుతున్నఉపాధ్యాయ సంఘాల నాయకులు

వినూత్న రీతిలో ప్రొద్దుటూరు

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఎన్.వరదరాజులరెడ్డి

ప్రజాశక్తి - కడప

అధికారులు వినూత్నమైన ఆలోచనలతో సృజనాత్మకత రీతిలో ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఎన్. వరదరాజుల రెడ్డి సంయుక్తంగా అధికారులకు సూచించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాల్లో ప్రొద్దుటూరు డ్రెయినేజీ వ్యవస్థ, కమర్షియల్ మార్కెట్ యార్డ్ అభివృద్ధి పనులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు డ్రెయినేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు అధికారులు కృషి చేయాలని, వినూత్న ఆలోచనలతో ప్రణాళిక బద్ధంగా ప్లాన్ తయారు చేసి అంచలంచలుగా పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పనులు చేపట్టాలన్నారు. డ్రెయినేజీ వ్యవస్థను ఇంకా మెరుగు పరచాల్సి ఉందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ జనాభా ఎంత, విస్తీర్ణం ఎంత ఉందని డ్రెయినేజీ వ్యవస్థ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఏ మేరకు నిధులు అవసరమవుతాయో అంచనాలు తయారు చేసి నిర్దేశించిన ఆదేశాలు, సూచనలను పాటించాలన్నారు. ప్రస్తుతం తయారు చేసిన నమునాల్లో కొన్ని మార్పులు చేయాల్సి ఉందన్నారు. ప్రొద్దుటూరును జోన్లవారీగా విభజించి ఒక్కొక్కటిగా పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పనిలోనూ నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. ప్రొద్దుటూరులో నిర్మించనున్న కమర్షియల్ మార్కెట్ యార్డ్ ఆధునాతనంగా నిర్మించాలని.. కూరగాయలు, నిత్యవసర వస్తువులు, ఇతర వ్యాపారాల షాపులు తోపాటు బంగారు నగల షాపులు కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అధికారులు అందరూ సమన్వయంతో వినూత్న ఆలోచనలతో అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం ప్రొద్దుటూరు పట్టణంలో ఎన్ని గృహాలు ఉన్నాయని, ఎంత జనాభా ఉందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రొద్దుటూరు పట్టణ ప్రాంతంలో జనాభా అతివేగంగా పెరుగుతోందని అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న డ్రెయినేజీ వ్యవస్థ ఎంతవరకు ఉపయోగపడుతుందనే విషయం చెప్పాలని, డ్రెయినేజీ వ్యవస్థ మరింత విస్తరించేందుకు ఎంత మేర నిధులు అవసరమని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందుకు సంబంధించి నిధుల అంచనాలను తెలపాలని చెప్పారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం అభివృద్ధి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జెసి అదితిసింగ్, ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ప్రొద్దుటూరు టిడిపి యువ నాయకుడు శివారెడ్డి, తహశీల్దారు గంగయ్య, మున్సిపల్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

మహానాడును విజయవంతం చేయాలి

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌రావు

ప్రజాశక్తి- కడప అర్బన్

వైఎస్ఆర్ జిల్లాలో నిర్వహించే మహానాడును విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. పబ్బాపురం వద్ద నిర్వహించే మహానాడు స్థల ఏర్పాట్లన పరిశీలించారు. ఆయనకు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి మహానాడు ఏర్పాట్ల గురించి వివరించారు. ప్రాంగణంలోని మైదాన అభివృద్ధి, వేదికలు, సాంకేతిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లపై పల్లా శ్రీనివాస్ రావు వివరాలు తెలుసుకున్నారు. మహానాడును విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కార్యాచరణ అమలులో ఉందని వివరించారు. మహానాడును విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను దగ్గరుండి నాయకులు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ప్రతి చిన్న అంశాన్ని సమీక్షించి, అవసరమైన సూచనలు అందిస్తున్నామని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎపిఐఐసి చైర్మన్ రామరాజు, భూపేష్, కలెక్టర్, ఎస్‌పి, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహానాడు ప్రాంగణంలో నిర్వహిస్తున్న పనులను శనివారం టిడిపి జిల్లా అధికార ప్రతినిది ఆమూరి బాలదాసు, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి గగ్గుటూరు నజీర్, సీనియర్ నాయకుడు చీకటి చార్లెస్, బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి, దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజ్మతుల్లా తోకలిసి పర్యవేక్షించారు. మహానాడు విజయవంతానికి జిల్లా ప్రజలు విరివిగపాల్గొని జయప్రదం చేయాలని కోరారు. గగ్గుటూరు నజీర్, చీకటిచార్లేస్ మాట్లాడుతూ టిడిపి మహానాడు జిల్లాచరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు.

ప్రతి ఒక్కరూ సహకరించాలి

మహానాడు విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శులు హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి కోరారు. శనివారం హరి టవర్స్‌లో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొదటిసారిగా ఈనెల 27, 28, 29 తేదీలలో పసుపు పండుగ మహానాడు నిర్వహిస్తున్నారని చెప్పారు. తెలుగుదేశం 43 సంవత్సరాల చరిత్రలో మొదటిసారిగా కడప లో మహానాడు నిర్వహించడం జిల్లా వాసులకే కాక రాయలసీమ వాసులకు గర్వకారణం గా భావిస్తున్నామని చెప్పారు. అందరం కలిసి మహానాడును విజయవంతం చయాలని పిలుపునిచ్చారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు ఆమూరు బాలదాసు

చింతకొమ్మదిన్నె : తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మహానాడు ఏర్పాట్ల పనులను శనివారం కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్య రెడ్డి మహానాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా ఉమ్మడి కడప జిల్లాలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాన్ని చరిత్రలో నిలిచిపోయేలా కని, విని ఎరుగని రీతిలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు, మహానాడు ప్రాంగణానికి 125 ఎకరాల సువిశాలమైన ప్రాంగణంతోపాటు, పార్కింగ్ కోసం 300 ఎకరాలకు పైగా సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు, కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు ,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు టి.వి. కృష్ణారెడ్డి కేశవరెడ్డి పాల్గొన్నారు.



సెల్‌కౌంట్ అనలైజర్ మిషన్‌ను ప్రారంభిస్తున్న ఎస్‌పి

ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి : ఎస్‌పి

ప్రజాశక్తి- కడప అర్బన్

పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి క్రమం తప్పక వైద్య పరీక్షలు చేయించుకోవాలని, తగిన చికిత్స తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని ఎస్‌పి ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని జిల్లా పోలీస్ సంక్షేమ ఆస్పత్రిలో రూ. 4.5 లక్షలతో పోలీస్ సంక్షేమంలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక సెల్ కౌంట్ అనలైజర్ మిషన్(కంప్లీట్ బ్లడ్ పిక్చర్ మిషన్)ను ఎస్‌పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మిషన్ పనితీరును యూనిట్ డాక్టర్ మేరీ సుజాతను అడిగి తెలుసుకున్నారు. సెల్ కౌంట్ మిషన్ ద్వారా ఉచితంగా పోలీస్ సిబ్బందికి, వారి కుటుంబాలకు పలు రకాల ప్రాణాధార రక్త పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉంటాయన్నారు. హిమోగ్లోబిన్, బ్లడ్ ప్లేట్ లెట్స్, తెల్ల రక్త కణాలు, ఇతరత్రా రక్త పరీక్షలు చేయించుకుని, అవసరమైన చికిత్స తీసుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి బయట ఖరీదైన రక్త పరీక్షలను నేటి నుంచి పోలీస్ సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు అందుబాటులోకి తేవడం పట్ల పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు దూలం సురేష్ హర్షం వ్యక్తం చేశారు. పోలీస్ సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచితంగా కార్యక్రమంలో అదనపు ఎస్.పి (పరిపాలన) కె.ప్రకాష్ బాబు, ఆర్.ఐ లు టైటస్, వీరేష్, శ్రీశైల రెడ్డి, యూనిట్ డాక్టర్ మేరీ సుజాత, ఆర్ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు తొలగింపు

ప్రజాశక్తి - వల్లూరు

వంక పోరంబోకులో అక్రమంగా నిర్మించిన కట్టడాన్ని వల్లూరు రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించి అక్రమ కట్టడాన్ని కూల్చివేశారు. వల్లూరు మండలం తోళ్ళగంగనపల్లె వద్ద నలిపిరెడ్డి పల్లెకు చెందిన వైసిపి నాయకుడు విశ్వనాథ్ రెడ్డి గత ప్రభుత్వం హయంలో అధికారం అడ్డుపెట్టుకొని 30 సెంట్ల వంక పోరంబోకు స్థలాన్ని ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మించారు. సర్వే నంబర్ 87లో అక్రమ కట్టడాలను గుర్తించిన రెవెన్యూ అధికారుల శనివారం జెసిబితో కూల్చివేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీవాణి మాట్లాడుతూ వంక పోరంబోకులో అక్రమంగా నిర్మించడంతో నిర్మాణాన్ని కూల్చివేశామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.



జెసిబితో అక్రమ కట్టడాలు తొలగిస్తున్న అధికారులు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మెజిషియన్

మాయాజాలంతో మెరుగైన పరిశీలన శక్తి

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి సెలవుల సందర్భంగా నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా మెజిషియన్ సమీర్ బాష ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేకంగా మ్యాజిక్ క్లాసు నిర్వహించారు. ఈ తరగతులలో విద్యార్థులకు ఆకర్షణీయమైన పలు మ్యాజిక్ ట్రిక్స్ ప్రదర్శించడమే కాకుండా వాటి వెనుక ఉన్న శాస్త్రీయ కారణాలను కూడా వివరిస్తూ సమీర్ బాష విద్యార్థుల్లో విజ్ఞానంపై ఆసక్తిని పెంచడానికి కృషి చేశారు. చక్కెరను చాక్లెట్లుగా మార్చడం, అగ్గిపెట్టిలో ఉన్న ఐదు రూపాయల నాణ్యాన్ని మాయం చేయడం, చేతిలో మంటలు వెలిగించడం వంటి ట్రిక్స్ పిల్లలకు సరదా, వినోదంతో పాటు శాస్త్రాన్ని అర్థం చేసుకునే మార్గాన్ని చూపాయి. కార్యక్రమానికి గ్రంథాలయ సెక్రటరీ అమీరుద్దీన్ ప్రత్యేక అతిథిగా హాజరై పిల్లలతో కలిసి ట్రిక్స్ గమనిస్తూ వారిని ఉత్సాహపరిచారు. విద్యార్థుల పరిశీలన శక్తిని పెంచడమే కాకుండా విజ్ఞానాన్ని ఆచరణాత్మకంగా అర్థం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ సుబ్రమణ్యం, భారతి, గ్రంథాలయ సిబ్బంది పవన్, జేమ్స్ , గౌస్, రమణ విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను తొలగించాలని వినతి

ప్రజాశక్తి-చెన్నూరు

కెసి కెనాల్‌కు చెందిన స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగించి తన భూమికి దారిని ఏర్పాటు చేయాలని రైతు అంబవరం భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డికి వినతి చేసుకున్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం చెన్నూరు గ్రామపంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేను కలిసి ఆయన సమస్యను విన్నవించారు.ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ గత ఏడాది కిందట చెన్నూరు కెసి కెనాల్ కాలువ స్థలమును ఆక్రమించి గృహ నిర్మాణం చేపట్టడంతో దిగువన ఉన్న తన భూమికి దారి లేకుండా పోయిందని చెప్పారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌ను పలుమార్లు కలిసి వినతి చేసుకోగా ఆయన ద్వారా స్థానిక తహశీల్దార్, కెసి కెనాల్ అధికారులు ద్వారా కొలతలు వేసి అక్రమ నిర్మాణం జరిగినంతవరకు మార్కింగ్ చేశారని తెలిపారు. మార్కింగ్ వేసి ఏడు నెలల గడుస్తున్నా అధికారుల్లో స్పందన లేదని ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని ఆయన ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే అక్రమ నిర్మాణాలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని డిపిఒకు సూచించారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్ : విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, గెలుపు ఓటమిలను స్ఫూర్తిగా తీసుకోవాలని పులివెందుల పురపాలక ఇన్‌ఛార్జి వై.ఎస్. మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పులివెందుల పట్టణంలోని రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న వైఎస్ఆర్ క్రికెట్ స్టేడియంలో వై.ఎస్. అభిషేక్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారం భించారు.సందర్భంగా మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటమిలో సహజమే అని క్రీడా స్ఫూర్తితో ఆడాలని పిలుపు నిచ్చారు. విజేతలకు రూ.60వేలు, రన్నర్స్ రూ. 30 వేలు, మూడో బహుమతి రూ. 10 వేలు, నాలుగో బహుమతి రూ.5 వేలు ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పులివెందుల పట్టణ వైసిపి కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, తూరు రసూల్, క్రికెట్ టీం ఆర్గనైజర్స్ శ్రవణ్ రెడ్డి, చిన్నా, సుమంత్, చెన్నయ్య,మహేష్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

జాతరను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి-చెన్నూరు : ఎల్లమ్మ జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలని కడప డిఎస్‌పి వెంకటేశ్వర్లు శాంతి కమిటీ సభ్యులకు సూచించారు. ఎల్లమ్మ జాతర నిర్వహణకై ముందు జాగ్రత్త చర్యలో భాగంగా శనివారం మధ్యాహ్నం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో సిఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇరు గ్రూపులకు శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ నేటి పరిస్థితులకు అనుకూలంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాతర నిర్వహిచుకోవాలని పేర్కొన్నారు. లేదంటే అనవసరంగా అందరిపై కేసులు బనాయిస్తే జైలుకు వెళ్లడం తప్ప మరో ప్రయోజనం ఉండదని హితవు చెప్పారు. కేసులు బనాయిస్తే తమ పిల్లల భవిష్యత్తు కూడా నాశనం అవుతుందని వివరించారు. ఎవరైనా ఎటువంటి ఘర్షణలకుదిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐ కృష్ణారెడ్డి, పోలీస్ సిబ్బంది, ఇరువర్గాల శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కియా కారెన్స్ క్లావిస్ కారు ఆవిష్కరణ

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప – కర్నూలు జాతీయ రహదారిలో ఉన్న హోసి ఆటో ప్రయివేట్ లిమిటెడ్ కియా కార్ షోరూమ్‌లో కియా కారెన్స్ క్లావిస్ కారును శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షోరూం మేనేజింగ్ డైరెక్టర్ జగన్నాథ రెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక సదుపాయాలతో కియా కారెన్స్ క్లావిస్ కారులో మార్కెట్లోకి విడుదల చేశామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంచి ఫ్యూచర్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కారు బుకింగ్ కోసం 9100773485 సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్లు చెరుకు నిరంజన్, సి.భారతి, సి. హోషిమారెడ్డి పాల్గొన్నారు.



కారు ఆవిష్కరిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్లు

ముగిసిన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో ఈ నెల 12 నుంచి 17 వరకు నిర్వహించిన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతగా ముగిశాయని, ఇందుకు సహకరించిన కలెక్టర్, అధికారులకు, జూనియర్ కళాశాల బోధన, బోధనేతర సిబ్బందికి అందరికి ఆర్ఐఒ వెంకటసుబ్బయ్య ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 19 నుంచి సప్లిమెంటరీ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం (సంస్కృతం, తెలుగు, గణితం, ఆంగ్లం, హిందీ, పౌర శాస్త్రం) నగరంలోని బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అపాయింట్మెంట్ ఆర్డర్లు పొందిన కడప, అన్నమయ్య జిల్లాల అధ్యాపకులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు.

ఉద్యోగులు వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె : ఎండలు తీవ్రత అధికంగా ఉండడంతో ఉద్యోగులు వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్ఐ లోకేష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద రెవెన్యూ ఉద్యోగులకు ఒఆర్ఎస్ ప్యాకెట్లును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ప్యాకెట్ లీటర్ నీటిలో కలుపుకొని గంట గంటకు తాగితే వడ దెబ్బకు గురి కాకుండా ఉంటారని చెప్పారు. ఫీల్డ్‌కు పోయినప్పుడు తలకు టోపిలను ధరించడంతో పాటు తాగునీటి బాటిల్‌ను వెంట పెట్టుకోవాలని కోరారు.

31 చలో సంగమేశ్వర

ప్రజాశక్తి- కడప అర్బన్ : రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 31న సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన తొమ్మిదో వార్షికోత్సవ సంగమేశ్వర సభను జయప్రదం చేయాలని ఆర్‌విఎస్ రాష్ట్ర కార్యదర్శి మల్లేల జగదీష్ పేర్కొన్నారు. శనివారం రాయలసీమ విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ అంటే అమరావతి, పోలవరం కాదు అందరి ప్రదేశ్ అంటూ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలను అమలు చేయడంతో పాటు రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసి సాగు, తాగునీరు అందించాలని పేర్కొన్నారు. కడపలో ఎర్రచందన ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తెలిపారు. రాయలసీమ వ్యాప్తంగా మూతపడిన పరిశ్రమలను తెరిపించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పుత్తా శివారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సత్తార్, బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప, ఎరుకుల హక్కుల పోరాట సమితి ద్రాక్షం శ్రీనివాసులు, ప్రసాద్ రావు , సయ్యద్ సలావుద్దీన్ , రాము, తలారి నారాయణ పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఉలికిపాటు

ప్రజాదృష్టి

జిల్లాలోని ఇటీవలి పరిణామాలు ఉలికిపాటుకు గురిచేశాయి. బ్రహ్మంగారిమఠం మండలంలోని ఐదుగురు పిల్లలు ఊతకెళ్లి మృత్యువాత పడడం దిగ్భ్రాంతికి గురిచేసింది. ఫ్రీహోల్డ్ భూముల వ్యవహారంలో 13 మంది తహశీల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం రెవెన్యూ యంత్రాంగాన్ని ఉలికిపాటుకు గురి చేసింది. జిల్లాలో అరటి, చీనీ, మామిడి వ్యాపారులు సిండికేట్ కావడం ద్వారా ఉద్యాన రైతును నిలువు దోపిడీకి చేయడం ఆందోళన కలిగిస్తోంది. కడప మేయర్ సురేష్‌బాబును పదవి నుంచి తొలగిస్తూ జిఒ జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. వేసవి సీజన్ కావడంతో యువత ఊతకెళ్లడం పరిపాటి. జిల్లాలోని బ్రహ్మంగారిమఠం మండలంలోని మల్లేపల్లిలో మండుతున్న ఎండల వేడిమికి తాళలేక ఈతకు వెళ్లిన యువత ఉన్న ఫళంగా బావిలో నీట మునిగిన ఘటనలో నలుగురు మృత్యువాత పడడం చర్చనీయాంశంగా మారింది. ఎవరి తప్పిదాలు ఎలా ఉన్నప్పటికీ తల్లిదండ్రులు పిల్లల పట్ల మరింత జవాబుదారీతనంగా ఉండాల్సిన లోపాల్ని ఎత్తి చూపించింది. ఈతరాని పిల్లలను బావుల దగ్గరకు వెళ్లనీయకుండా చేయడంలోని తప్పిదం పర్యవసానంగా మృత్యువాత పడడం ఆందోళన కలిగించింది. ఏటా వేసవి సీజన్‌లో సరదా కోసం ఈతలకు వెళ్లిన పిల్లలు మృత్యువాత పడడం తెలిసిందే. వైసిపి హయాంలో ఫ్రీ హోల్డ్ భూముల పందేరంలో తప్పిదాలకు పాల్పడిన 13 తహశీల్దార్లకు నోటీసులు జారీ కావడంతో జిల్లా రెవెన్యూ యంత్రాంగం ఉలికిపాటుకు గురిచేసింది. చట్టాన్ని ఉల్లంఘించిన తహశీల్దార్లపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. రాజకీయ నాయకుల ప్రవేయాన్ని పరిగణలోకి తీసుకుని, లబ్ధిపొందిన రాజకీయ నాయకులపై చర్యలు తీసుకునే అవకాశాల్ని పరిశీలిస్తే భవిష్యత్ ఇటువంటి దుష్పరిణామాలకు చెక్‌పడే అవకాశాలు ఉంటాయనే సంగతిని గ్రహించాలి. తప్పిదాలకు పాల్పడిన రాజకీయ నాయకుల్ని వదిలేసి, అధికారులను బదనాం చేస్తే సమాజానికి ఎటువంటి ప్రయోజనం ఉండదని గ్రహించాలి. కడప జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని ఊదరగొడుతున్న రాజకీయ నాయకత్వం ఉద్యాన రైతులు నిలువు దోపిడీకి గురిచేస్తోంది. రాజకీయ నాయకుల అండదండలు కలిగిన వ్యాపారులు సిండికేట్‌గా మారి, రైతులను శ్రమను నిలువునా దోపిడీ చేస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రంలోని అనంతపురం, తిరుపతి మార్కెట్‌యార్డుల్లో టన్ను చీనీ రూ.26 వేలు పలుకుతుండగా, పులివెందుల మార్కెట్ యార్డులో టన్ను చీనీ రూ.12 వేల నుంచి రూ.18 వేలలోపునకు పరిమితం కావడం వెనుక ఎవరు ఉన్నారనే అంశంపై దృష్టి సారించాలి. ఇందుకు సంబంధించిన బాధ్యులపై రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకోవాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు పులివెందుల పర్యటన సందర్భాల్లో జెట్యాక్స్‌ను కత్తిరిస్తామని పలుసందర్భాల్లో ఎగతాళి చేయడం తెలిసిందే. ఆచరణలో వస్తే మాటలకే పరిమితం కావడం విస్మయాన్ని కలిగిస్తోంది. తాజాగా కడప మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కె.సురేష్‌బాబును పదవిని తొలగిస్తూ జిఒ జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. బిసి నాయకుల్లో గుర్తింపు పొందిన మేయర్‌ను ఎదుర్కోవడంలో భాగంగానే రాజకీయంగా బలి చేశారనే వాదన వినిపిస్తోంది. కడప ఎమ్మెల్యేకు మున్సిపల్ జనరల్‌బాడీ సమావేశంలో వేదికపై కుర్చీ వేయలేదనే అక్కసుతో చేసిన ఫిర్యాదు ఆధారంగానే పదవి నుంచి తప్పించారనే వాదన జనాంతికంగా వినిపిస్తోంది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రాష్ట్ర అధికార యంత్రాంగం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ పేరుతో మున్సిపల్ యాక్టు–1955ను ఉల్లఘించి కుటుంబ సభ్యుల కంపెనీ పేరుతో కాంట్రాక్టు కార్యకలాపాలను సాగించారనే నెపంతో మేయర్ పదవి నుంచి తప్పించడం చర్చనీయాంశంగా మారిందని చెప్పవచ్చు.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి


కార్నియాలను అందజేస్తున్న మృతుని బంధువులు

నేత్రదానంతో ఇద్దరి అంధులకు చూపు

ప్రజాశక్తి- పులివెందుల టౌన్

నేత్రదానం ఇద్దరి అంధులకు చూపు అని స్నేహిత అమృతహస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షుడు రాజు అన్నారు. పట్టణం లోని సగిలి బసిరెడ్డి శనివారం మరణించడంతో ఆయన కుమారులు శ్రీధర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, కోడళ్లు అనిత, శిరీష నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కు సమాచారం ఇచ్చారు. టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతుని నివాసంలో పార్ధివ దేహం నుండి సేకరించిన కార్నియాలను మున్సిపల్ ఇన్‌ఛార్జి. వై.ఎస్. మనోహర్‌రెడ్డి, మృతుని కుటుంబ సభ్యుల చేతులమీదుగా తీసుకుని, సేకరించిన కార్నియాలను హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు మాట్లాడుతూ అన్ని దానాలకన్నా అంధులకు చూపు ఇచ్చే నేత్రదానం గొప్పది, వెల కట్టలేనిది అని ఉన్నారు. కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన, మనిషి మరణానంతరం మట్టిలో కలసి పోయే నేత్రాలు దానం చేసేందుకు నేత్రదానంపై అవగాహన కలిగి 9966609364 లేదా 7093204537 లకు సమాచారం ఇస్తే చాలు పార్ధివ దేహం వద్దకే వచ్చి కార్నియా లను సేకరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ వై.ఎస్. ప్రమీలమ్మ, పుర ప్రముఖులు వై.ఎస్. మదన్‌మోహన్‌రెడ్డి, వైయస్ ప్రతాప్ రెడ్డి, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.


మాట్లాడుతున్న ఎంపిడిఒ వీరకిశోర్

పక్షులకు తాగునీటి కొరత రాకుండా చూడాలి

ప్రజాశక్తి - చాపాడు

వేసవిలో పక్షులకు తాగునీటి కొరత రాకుండా ప్రతి ఒక్కరూ చూడాలని ఎంపిడిఒ వీర కిషోర్ తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలలో వేసవి కాలములో పక్షులకు నీటిని డబ్బాలు, తొట్లలో ఏర్పాటు చేయాలన్నారు. దీనిపై స్నేహితులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వేసవి సెలవులలో గ్రంథాలయానికి వచ్చి విద్యార్థులు చక్కగా పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ వేసవిలో ఎండతీవ్రతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జె శివ శంకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ చిన్నయ్య

అర్జీలను వెంటనే పరిష్కరించాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల నియోజకవర్గ పరిధిలోని స్పందన ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆర్‌డిఒ చిన్నయ్య తెలిపారు. శనివారం ఉదయం తన కార్యాలయంలో ఆర్‌డిఒ నియోజకవర్గ పరిధిలోని రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వం స్పందన అర్జీలను వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేయాలని, అలాగే ఫిర్యాదు దారులతో గౌరవంగా మాట్లాడాలని అధికారులకు సూచించారు. అనంతరం పరిష్కరించిన స్పందన అర్జీలకు ప్రజలు తెలిపిన వివరాలలో అధికారుల నిర్లక్ష్యం పూర్తిస్థాయిలో ఉందని, వాటిలో కొన్ని వివరాలను చూపిస్తూ ఇలాంటివి మళ్లీ పునరావతం కాకుండా చూసుకోవాలని తెలిపారు.

క్రైం కార్నర్

ట్రాక్టర్‌ను ఢీకొన్న ఆటో
- మహిళా కూలీ మృతి - 8 మందికి గాయాలు

ప్రజాశక్తి - చాపాడు(మైదుకూరు)

మైదుకూరు మం డల పరిధిలోని లెక్కల వారిపల్లె గ్రామ సమీపంలో కూలీలతో వెళ్తున్న ఆటో ట్రాక్టర్ ను ఢీకొన్న సంఘటన చోటు చేసుకుంది. మైదుకూరు అర్బన్ పోలీసుల వివరాల మేరకు.. మైదుకూరు పుర పాలక పరిధిలోని నాను బాలపల్లి నుంచి మండల పరిధిలోని లెక్కలవారిపల్లెకు వ్యవసాయ పనులు నిమిత్తం కూలీలు ఆటోలో బయలుదేరారు. లెక్కలవారిపల్లె సమీపంలోకి రాగానే ఆటో ట్రాక్టర్‌ను ఢీకొనడంతో నానుబాలకు పల్లెకు చెందిన సుబ్బమ్మ (35) అక్కడికక్కడే మృతి చెందింది .మరో మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదంలో సుమారు ఏడుగురు కూలీలకు గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి- పులివెందుల రూరల్

పట్టణంలోని పాత కడప బస్టాండ్ వద్ద వెంకటేశ్వర మద్యం దుకాణం సమీపంలో శనివారం గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందాడు. ఇతను జీపులు స్టాండ్ ,గరండాల్ కడప బస్టాండ్ , పలు వీధుల్లో యాచించుకుంటూ తిరుగుతూ ఉండేవాడు. మద్యం కోసం వెంకటేశ్వర వైన్స్ వద్దకు వెళ్లి మద్యం తీసుకొని వర్షం వస్తూ ఉండడంతో అక్కడే నిలబడి పోయాడు. కొంత సేపటికి అలాగే పడిపోయి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అక్కడున్న స్థానికులను అడిగారు. ఎవరు ఏమి చెప్పకపోవడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పిడుగు పడి మరో వ్యక్తి..

ప్రజాశక్తి - చాపాడు : మండల పరిధిలోని పల్లవోలు గ్రామం వద్ద సిబిఐటి ఇంజినీరింగ్ కళాశాల ఎదురుగా శనివారం సాయంత్రం పడిన పిడుగుపాటుకు సుబ్రహ్మణ్యం (42) మృతి చెందారు. బంధువులు అందించిన వివరాలు ప్రకారం.. మృతుడు రోజు మాదిరిగా పశువులకు మేపుకునేందుకు పంట పొలాల్లోకి వెళ్లారు. ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో గాలివీచింది. అప్పుడే సమీపంలో పిడుగు పడడంతో మృతి చెందాడు. ఇతనితో పాటు కొంత దూరంలో మరో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. వారు సురక్షితంగా తప్పించుకోవడంతో బంధువులు ఊపిరి పీల్చుకున్నారు. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

అందరి సహకారంతోనే స్వచ్ఛాంధ్ర సాధ్యం : కలెక్టర్



చెన్నూరులో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్, జెసి, అధికారులు

ప్రజాశక్తి-చెన్నూరు

ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటేనే స్వచ్ఛ ఆంధ్ర సాధ్యమవుతుందని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, కమలాపురం శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. శనివారం చెన్నూరులో గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పొడిచెత్త, తడి చెత్తను వేరు చూసి హరిత రాయబారులకు అందించాలని కోరారు. నీటిని రోడ్లపైకి వదలకూడదని, నీటిని వృథా చేయకూడదని వారన్నారు. ప్రతి ఇంటి ఆవరణంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం సూచించిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ చెత్త పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు . స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అన్నారు. ప్రతినెలా మూడవ శనివారం కార్యక్రమ నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి ఇంటి ముందు రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, వాటి వల్ల చల్లదనం ఏర్పడుతుందని వారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సూర్యఘర్ ప్రవేశపెట్టిందని ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ పథకం కింద సోలార్ 50 శాతం సబ్సిడీతో అందిస్తుందని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం గ్రామపంచాయతీ నుంచి పాత బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదిత్య సింగ్, డిపిఒ రాజలక్ష్మి, ఎంపిపి చీర్ల. సురేష్ యాదవ్, డిఆర్‌డిఎ పీడీ రాజ్యలక్ష్మి, ఆర్‌డిఒ ఎర్విన్, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, ఎంపిడిఒ కిరణ్ మోహన్రావు, పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, తహశీల్దార్‌సరస్వతి, ఎటిఎం వెంకటేశు, ఎపిఒ శైలజ, మహిళలు, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **కడప అర్బన్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ‘స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర’కార్యక్రమాన్ని శనివారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీస్ సంక్షేమ ఆస్పత్రి ఆవరణలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్‌పి అశోక్ కుమార్ మొక్కను నాటారు. భూమిపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు చెట్లు ఎంతగానో ఉపయోగపడ తాయని పేర్కొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడం సామాజిక బాధ్యతగా భావించి అందరూ సమష్టిగా కృషి చేయాలని, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి (పరిపాలన) కె.ప్రకాష్ బాబు, ఆర్ఐలు టైటస్, వీరేష్, శ్రీశైల రెడ్డి, యూనిట్ డాక్టర్ మేరీ సుజాత, ఆర్ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్ పాల్గొన్నారు. **చాపాడు :** స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా మేలో వేడిని ఎదుర్కోవడంపై శనివారం చాపాడులో ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ వీర కిషోర్ మాట్లాడుతూ మన శరీరంలో తగినంత నీరు ద్రవాలు సంవృద్ధిగా ఉండేలా చూసుకోవాలన్నారు. అవసరం మేరకు మాత్రమే ఆరు బయట సంచరించాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ కుమార్, విద్యాశాఖ అధికారి రవిశంకర్, వంశీకృష్ణ, అంగన్వాడి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ముద్దనూరు :** వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలమని ఎంపిడిఒ ముకుందరెడ్డి, డిప్యూటీ ఎంపిడిఒ వీర భద్రుడు తెలిపారు. ముద్దనూరు, ఉప్పలూరు గ్రామ పంచాయతీల్లో శనివారం సర్పంచులు బోనం సరళ, పల్లా గంగయ్య ఆధ్వర్యంలో కార్యదర్శులు లక్ష్మి నరసింహులు, విజయ భారతి అధ్యక్షతన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రపై డ్వాక్రా మహిళలు ,ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీ చేసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉపాధి ఎపిఒ గంగయ్య,ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఉమారాణి,వెలుగు సిసి ఇబ్రహీం, సిబ్బంది పాల్గొన్నారు. **వేంపల్లె :** పారిశుధ్యంపై దృష్టి పెట్టి ప్రజలను రోగాల బారి నుండి కాపాడాలని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి, పులివెందుల సమన్వయ కర్త ధృవకుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార, పరక పట్టి వేంపల్లెలోని మెయిన్ బజార్ లో ఉన్న స్వచ్ఛందంగాచెత్త తొలగించే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లె, వేముల, చక్రాయపేట, పెండ్లిమర్రి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, రామాంజనేయరెడ్డి, వెంకటేష్, మహబూబ్ బాషా, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, బద్రి, వేమయ్య, వేమా రాజా, నాగరాజు, రమణ, వినయ్, రవి, సాయి పాల్గొన్నారు. **వేముల :** మండల కేంద్రంలోని స్థానిక విధులలో అధికారులు శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిడిపి నాయకుడు పేర్ల శేషారెడ్డి హాజరయ్యారు. మండల అధికారులు, వైద్య సిబ్బంది, ఎంపిడిఒ కార్యాలయం నుండి అవగహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రాధా కృష్ణ వేణి, ఇఒపిఆర్‌డి పద్మావతి, వెలుగు ఎపిఎం ఆంజనేయులు, ఉపాధిహామీ ఇసి మధుసూదన్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎఇ అబ్దుల్లా, మండల సమాఖ్య, వైద్య, సచవాలయాలు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు. **ఖాజీపేట:** ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రత పాటించడంతోపాటు, గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని సచివాలయం కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. శనివారం భూమాయ పల్లె పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించారు. పరిసరాల శుభ్రత గురించి వివరిస్తూ ప్రజలను చైతన్యవంతుల్ని చేశారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.


తొండూరులో ర్యాలీ నిర్వహస్తున్న వైద్యులు, ప్రజలు

వైభవంగా ‘నారాపుర’ రథోత్సవం


పట్టణంలో రథోత్సవం , పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి రథోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం జమ్మలమడుగు పట్టణం వేలాదిమంది భక్తులతో శ్రీదేవి - భూదేవి సమేతులై శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి వారు పురవీధులలో ఊరేగించారు. కన్నుల పండుగలా రథోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి, ఆయన సతీమణి అరుణమ్మ కలసి పూజలు చేశారు.


ఆకట్టుకున్న వేషధారణల ప్రదర్శన

రథోత్సవంలో శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీదేవి భూదేవి వేషధారణలో ఆకట్టుకున్నారు. రథోత్సవం ఉదయం 8.30 దేవాలయం వద్ద నుంచి తేరురోడ్డు, తాడిపత్రి రోడ్డు, స్టేట్ బ్యాంక్ మీదుగా పాత బస్టాండు కూడలిలోకి చేరుకుంది. అక్కడి నుంచి మార్కెట్ వీధి, ఆంజనేయ స్వామి దేవాలయం వరకు మధ్యాహ్నంకు చేరుకుంది. తిరిగి మధ్యాహ్నం మూడు గంటలకు రథం ప్రారంభమై మెయిన్ బజారు, కన్యకా పరమేశ్వర స్వామి వీధి, అమ్మవారి శాల, పలగాడి మోటు నుంచి తిరిగి ఆలయ ప్రాంగణంలోకి సాయంత్రానికి చేరుకుంది. రథం ప్రారంభమైనప్పటి నుంచి పురవీధులను నీటితో తడుపుతూ స్వామి వారిని ఊరేగించారు. ప్రజలకు భక్తులకు ఎక్కడికక్కడ మజ్జిగ ప్యాకెట్లు, రస్నా, పానకం లను దుకాణాల ముందర, ట్రాక్టర్లు తో అందించారు. చెక్కభజన, కోలాటం చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామి రెడ్డి ఆధ్వర్యంలో, శ్రీవారి సేవా సమితి ఆధ్వర్యంలో అలంకార్ ఫంక్షన్ హాల్‌లో పాత బస్టాండ్‌లోని తహశీల్దార్ కార్యాలయ పరిసరాల్లో, ఎల్ఐసి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. డిఎస్‌పి వెంకటేశ్వరావు భారీ బందోబస్తు నిర్వహించంచారు.

రథోత్సవం రోజు ముస్లిం సోదరులు హిందువులకు పాయసం చేసి పాత బస్టాండ్‌లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, ప్రస్తుత కౌన్సిలర్ ముల్లా జానీని, ముస్లిం సోదరులను వైసిపి ఉప్పలపాడు శ్రీనివాసులు రెడ్డి, కె.కె. వెంకట రమణా రెడ్డి, న్యాయవాది ఉండేలా ముని సుబ్బారెడ్డి పలువురు అభినందించారు.

రూ.5 కోట్లతో శ్మశాన వాటికల అభివృద్ధి

ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు నియోజకవర్గ పరిధిలో 25 శ్మశాన వాటికల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించామని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని అన్నవరం, బద్రిపల్లి గ్రామాల్లో శ్మశాన వాటికల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అన్నవరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతగా ప్రతి మండలంలో ఐదు గ్రామాల శ్మశాన వాటికలను ఎంపిక చేసి అభివృద్ధి పరుస్తున్నామన్నారు. ప్రతి గ్రామానికి రూ. 20 లక్షలతో అన్ని రకాల వసతులతో శ్మశానవాటికలను నిర్మించేందుకు చర్యలు చేపట్టామన్నారు. శ్మశాన వాటికలు పూర్తికాగానే అన్ని గ్రామాలలో నిర్మించేందుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. ప్రజలు కూడా సహకరించాలని తెలిపారు కార్యక్రమంలో తహశీల్దార్ రమాకుమారి, ఎంపిడిఒ వీర కిషోర్, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డి, మాజీ మండల శాఖ అధ్యక్షుడు వై.వి సుబ్బారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, బద్రి పల్లె సర్పంచ్ గుత్తి మల్లేశ్వరి , నారాయణ యాదవ్,నాయకులు , సచివాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు. **దువ్వూరు :** మండల పరిధిలోని బుక్కయ్య పల్లె గ్రామంలో శ్మశాన వాటికకు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో శ్మశాన వాటికకు నిర్మిస్తానని ఇచ్చిన హామీని ప్రతి గ్రామంలో నెరవేర్చి నిలబెట్టుకుంటున్నామని తెలిపారు. ం కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మద్యం పాలసీలో మోసం

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు

మద్యం పాలసీ ద్వారా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతలో ప్రభుత్వమే మద్యం అమ్మకాలను చేసింది కాబట్టి ఎక్కడ మోసం లేదని, ఇప్పుడు ప్రయివేట్ వ్యక్తులు మద్యం అమ్మకాలు కొనసాగిస్తుండడంతో మోసం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రొద్దుటూరులో 40 బ్రాందీ షాపులు ఉన్నాయని ప్రతి బ్రాందీ షాపు నుండి నెలకు ఎక్సైజ్ శాఖకు రూ.70 వేలు, పోలీస్ శాఖకు రూ 30 వేలువెళు తోందన్నారు. ఈ లెక్కన చిన్న బాబుకు రూ. 1000 కోట్లు, మద్యం తయారీదారుల నుంచి పెదబాబుకు సంవత్సరానికి రూ.1000 కోట్లు కమీషన్లు రూపంలో అందుతోందని ఆరోపించారు. ఈ విధంగా సంవత్సరానికి రూ.2000 కోట్లు, ఐదు సంవత్సరాలకు రూ.10000 కోట్లు అవినీతి జరుగుతుందని రాచమల్లు విమర్శించారు. మద్యం పాలసీలో కమిషన్లు దండుకున్నారని ఈ ప్రభుత్వం ఆరోపిస్తుందన్నారు. ధరలు తగ్గిస్తానని తగ్గించలేదన్నారు. నాణ్యత కలిగిన మద్యం అమ్ముతామని ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం నాయకులు ఎవరైనా ఇవి తప్పుడు ఆరోపణలు అని సోదాహరణలతో వివరించగలిగితే తాను రాజకీయాల నుండి తప్పుకుంటానని సవాల్ విసిరారు.

రక్తపోటు పరీక్షలు చేయించుకోవాలి

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు : 30 ఏళ్లు పైబడిన వారందరూ తరచుగా రక్తపోటును పరీక్ష చేయించుకోవాలని వైద్యులు తెలిపారు. ప్రపంచ అధిక రక్తపోటు దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక జిబి రోడ్డు పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ శశిభూషణ్‌రెడ్డి, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శివప్రసాద్ రెడ్డి మాట్లాడారు. ప్రతి కుటుంబంలో సమస్యలు వస్తూ పోతూఉంటాయి. వాటి గురించి ఆలోచిస్తూ బిపిని పెంచుకోవద్దని వారు సలహా ఇచ్చారు. ఆహారపు అలవాట్లు ధ్యానం, యోగా, వాకింగ్ చేయడం వల్ల బిపిని నియంత్రించవచ్చున్నారు. బిపి, డయాబెటిస్, కేన్సర్ పరీక్షలు కూడా తరచూ చేయించుకోవడం వల్ల బిపిని అరికట్టవచ్చు అన్నారు.

మహ్మద్ అలీకి కెమిస్ట్రీలో డాక్టరేట్




డాక్టరేట్ అందుకుంటున్న మహ్మద్‌అలీ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్ : జెఎన్‌టియు అనంతపురంలో కెమిస్ట్రీలో షేక్ మహమ్మద్ అలీకి డాక్టరేట్ (పిహెచ్‌డి) లభించింది. శనివారం మున్సిపాల్టీ జండమాను వీధికి చెందిన షేక్ మహబూబ్ బాషా పెద్ద కుమారుడు షేక్ మహమ్మద్ అలీకి అనంతపురం విశ్వవిద్యాలయం 14వ స్నాతకోత్సవ వేడుకలో భాగంగా గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, జెఎన్‌టియుఎ వైస్ చాన్సలర్ హెచ్. సుదర్శన్‌రావు ఈ ప్రతిష్టాత్మక గౌరవాన్ని ప్రదానం చేశారు. ఎల్ సిఎంఎస్/ ఎమ్మెస్ ఉప యో గించి ఫార్మాస్యూటికల్ డ్రగ్స్‌లో జెనోటాక్సిక్ ఇంప్యూరిటీస్ గుర్తింపు, పరి మాణీకరణ కోసం విశ్లేషణాత్మక పద్ధతుల అభివృద్ధి, వాలిడేషన్ అనే పరిశో ధనకు డాక్టోరల్ డిగ్రీ లభించింది. అనంతపురంలోని జెఎన్‌టియు విశిష్ట కెమి స్ట్రీ ప్రొఫెసర్, విసి ప్రొఫెసర్ ఎన్. దేవన్న మార్గదర్శకత్వంలో ఆయన పరిశోధన చేశారు. డాక్టరేట్‌ను తన తండ్రి కీ.శే. షేక్ మహబూబ్ బాషాకు అంకితం చేశారు.

ఎస్ఆర్‌టి విద్యార్థికి..

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)


పట్టా అందుకుంటున్న విద్యార్థి మహ్మద్ అక్రమ్

సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగంలో 2020-24 బ్యాచ్ విద్యార్థి సయ్యద్ మహమ్మద్ అక్రమ్ అనే విద్యార్థి అకాడమిక్స్‌లో 86.50 శాతంతో ఉత్తీర్ణత సాధించినందుకు జెఎన్‌టియు అనంతపురంలో శనివారం నిర్వహించిన 14వ స్నాతకోత్సవంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గౌరవ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన బంగారు పతకం అందుకున్నారని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి,హెచ్ ఓడిలు, అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు.

ప్రశాంతంగా ముగిసిన బహిరంగ వేలం

ప్రజాశక్తి - ముద్దనూరు

నాలుగు నెలలుగా వాయిదా పడుతూ వస్తున్న ముద్దనూరు బస్టాండ్, జంతు వధశాలకు సంబంధించిన బహిరంగ వేలం ప్రశాంతంగా ముగిసింది. స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం కార్యదర్శి లక్ష్మీ నరసింహులు ఆధ్వర్యంలో 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి గాను బస్టాండ్, జంతు వధశాలకు బహిరంగ వేలం పాట నిర్వహించారు. వేలంలో బస్టాండ్ సంబంధించి వాహనాలు రుసుం వసూళ్లు చేసుకునేందుకు ఊసొల్ల కల్పన రూ. 6.60 లక్షలకు దక్కించుకున్నారు. జంతు వధశాలలో రుసుం వసూళ్లు చేసుకోవడానికి ఊసొల్ల లక్ష్మీదేవి రూ. 1.56 లక్షలకు దక్కించుకున్నారు. వీరు రుసుం వసూళ్లు చేసుకునేందుకు నేటి నుండి 2026 మార్చి వరకు హక్కు కలిగి ఉన్నారని కార్యదర్శి తెలిపారు.

ఆహార నియమాలు పాటించాలి

ప్రజాశక్తి - తొండూరు

ప్రతి ఒక్కరూ ఆహార నియమాలు పాటిస్తే రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ రేష్మ పేర్కొన్నారు. ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా పట్టణంలో ప్రజలతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ‘రక్తపోటును కొలవండి, నియంత్రిచడి, ఎక్కువ కాలం జీవించండి’ అంటూ ప్లకార్డు ద్వారా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ జీవన శైలి మార్పు ద్వారా, వశపారంపర్యంగా,అధికబరువు, ఆహార నియమాలు పాటించక పోవడం, ఉప్పు, నూనెలు అధికంగా వాడుట, వ్యాయామం, శారీరక శ్రమ చేయకపోవడం అధిక మద్యం, మాంసం తీసుకోవడం వల్ల రక్తపోటు వచ్చే అవకాశం ఉంది. న చిన్న వయస్సు నుండే ఆహారం అలవాట్లు, వ్యాయామం, ఒత్తిడి తగ్గించుకోవడం లాంటివి పాటించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది సంక్రమణ వ్యాధులు రక్తపోటు, మధుమేహం లాంటి పరీక్షలు చేయడానికి ఇంటి వద్దకు వచ్చినప్పుడు సహకరించాలని పేర్కొన్నారు. రక్త పోటు వ్యాధి దీర్ఘకాలిక వ్యాధి, మందులు జీవితాంతం వాడాలని తెలిపారు. మందులు ప్రభుత్వాస్పత్రిలో ఉచితంగా లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, సూపర్‌వైజర్ శశికళ, సిబ్బంది ఓబులేసు. మేరి, కుమారి పాల్గొన్నారు.

వంతెనపై సమస్యకు తాత్కాలిక పరిష్కారం

ప్రజాశక్తి- జమ్మలమడుగు రూరల్


జాయింట్ల వద్ద తారు వేసిన అధికారులు

పెన్నానది బ్రిడ్జి పైన జాయింట్స్ వద్ద రబ్బర్లు వేయాలని అధికారులను కోరిన వెంటనే స్పందించినందుకు ధన్యవాదాలని డివైఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివ కుమార్ తెలిపారు. శనివారం వంతెనపై ఉన్న జాయింట్స్ వద్ద తారు వేయడాన్ని ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నుంచి ముద్దనూరు వెళ్లే బ్రిడ్జి పైన రోడ్డు మధ్యలో అటాచ్డ్ రబ్బర్లు పోవడంతో గుంతలుగా ఏర్పడి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తాత్కాలికంగా గుంతలు లేకుండా మధ్యలో తారు వేయడంతో ప్రజలు, వాహనదారులకు సమస్య తగ్గిందని అందుకు స్పందించిన అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రజల సమస్యల కోసం డివైఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని తెలియజేశారు.

రాజకీయాన్ని వ్యాపారం చేసిన
ఘనత రఘురామిరెడ్డిదే
- మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర

ప్రజాశక్తి - చాపాడు

రాజకీయాన్ని వ్యాపారం చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డిదే అని మునిసిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర పేర్కొన్నారు. శనివారం తన నివాసంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు గడిచిన మూడు నెలలకే రూ.కోటి తన అనుచరుల ద్వారా డిమాండ్ చేసి మాజీ ఎమ్మెల్యే తీసుకెళ్లారని ఆరోపించారు. మెత్తం రూ 2.50 కోట్లు తీసుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల అనంతరం వైసిపి కౌన్సిలర్లను గుంపు గుత్తగా అమ్మే ప్రయత్నం చేశారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు తనకు అనుకూలమైన వ్యక్తిని కమిషనర్‌ను నియమించి తనకు తెలియకుండానే ఇతరులకు పనులు అప్పగించారని వాపోయారు. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మొహం చూడక రెండు సంవత్సరాలు అయిందన్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో ఏ కౌన్సిలర్ దగ్గర కమీషన్లు తీసుకోలేదన్నారు. టిడిపి చైర్మన్ అభ్యర్థి వద్ద ఎక్కువ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేయమని వైసిపి కౌన్సిలర్లకు చెప్పడం నిజం కాదా అని ప్రశ్నించారు. టిడిపి అధికారంలోకి రావడంతో చైర్మన్ పీఠాన్ని దక్కించుకునే అవకాశం ఉందన్నారు. జగన్మోహన్‌రెడ్డితో ఒకసారి కలిపి మాట్లాడించాలని ఎంపీని అడిగినా ఉపయోగం లేదన్నారు. తనమీద అసూయతోనే వైసిపి కౌన్సిలర్లను జగన్ దగ్గరికి తీసుకెళ్లారన్నారు. తనకు తెలియకుండా వెళ్లారు కాబట్టి మనస్థాపనతో రాజీనామా చేశానని స్పష్టం చేశారు.


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాచునూరు చంద్ర